ఈమధ్య ఎవరో నన్ను టి.వికోసం ఒక చిన్న కథ వ్రాసిమ్మని కోరారు. అదేవిటంటే "ఆడదానికి ఆడదే శత్రువు" అనే సబ్జక్టు. ఒక విధంగా ఆలోచిస్తే ఆడదానికి ఆడదే శత్రువు కావడానికి కారణాలు లేకపోలేదు. కారణం పుట్టుకతోనే ఆడదానికి భగవంతుడు పెట్టిన కొన్ని కనిపించని అంతర్గతమైన బలహీనతలు! ముఖ్యంగా అసూయ! సంకుచిత స్వభావం! ఈ రెండూ ఆడదాన్ని పైకి రానీకుండా చేసే నయంగాని రోగాలు. ఆడ



దాన్ని త్రాసులో పడేసి మగవాడితో సమానంగా ఎంతో పైకి లేవదీద్దామన్నా ఒక మెట్టు కిందికి లాగేవి ఇవే. ఏం నీవు మాత్రం ఆడదానివి కావా అని అడగొచ్చు! అడగండి!

అందరి ఆడవాళ్ళల్లోనూ ఈ బలహీనతలు ఎక్కువగా ఉంటాయని నేను అనడంలేదు. అసలే ఉండవని నేనలేను! ఎక్కడో మాటికీ కోటికీ ఒక ఆడ మహానుభావురాలు లేకపోలేదు! అలా లేకపోతే చరిత్ర ప్రసిద్ధి చెందిన స్త్రీమూర్తులు ఎలా వెలిసే వారు? గొప్ప గొప్ప ఆడవారి గురించి నేనిక్కడ ప్రస్తావించడం లేదు! "ఎందరో మహానుభావులు" అని త్యాగయ్య చెప్పినట్లు ఎందరో మహానుభావురాళ్ళున్నారు. వారందరికీ నా వందనాలు. కానీ కొందరు ఆడవాళ్ళల్లో, నాకెదురైన కొందరు ఆడవాళ్ళనుగురించి, జీవితంలో నేను అక్కడక్కడా చూసిన వారి గురించి, విన్నవారి గురించి వ్రాస్తున్నాను. మాటికి డెబ్బైశాతం ఇలాంటి ఆడవాళ్ళేనని నేను చెప్పలేక పోయినా సగానికి పైగా ఇలాంటి వారే ఉన్నారనగలను!

అలాగే మగవారిలో ఇలాంటి బలహీనతలు ఉన్న వారు లేకపోలేదు! కానీ చాలా తక్కువ. పుట్టుక లోనే భగవంతుడు మగవారి వైపు మొగ్గి కాస్త పక్షపాతం చూపాడేమోననిపిస్తుంది. మగవారిలో ముఖ్యంగా లేనిది అసూయ! సంకుచిత స్వభావం. కొందరు మగవాళ్ళల్లో తొంగిచూసినా అసూయ లేనందువల్ల బతికి పోయారనే చెప్పాలి! కొందరు ఆడవాళ్ళని మగ ఆడవాళ్ళు అన్నట్లే కొందరు మగవాళ్ళల్లో ఆడ మగవాళ్ళని అనదగినవారున్నారు. ఆడవాళ్ళలా లేని గొప్పలు చెప్పుకోవడం, భార్యల్ని వాళ్ళ గొప్పదనాన్ని తెగపొగిడెయ్యడం ఇత్యాది ఆడంగి బుద్ధులుండే మగవాళ్ళు చాలామంది ఉన్నారు!

"ఎంతవారలైనా కాంతాదాసులే" అనే సామెతకు తగినట్లుగా భార్యాదాసులు మగవారిలో ఎక్కువశాతమే ఉన్నారు. ఇది ఒక్కటే భగవంతుడు మగవారిలో పుట్టుకతోనే పుట్టించిన బలహీనత! కొందరు మగవాళ్ళు ప్రతి మాటకీ ముందు ఊతపదంలా "నా భార్య ఉంది చూశారూ" అంటుంటారు.

పొట్టి కాకరకాయలాంటి మా అసిస్టెంట్ మేనేజర్ సింహాచలం మాటకు ముందు "నా భార్య ఉంది చూశారూ" అంటుంటాడు. మేమెక్కడ చూశామయ్యా నీ భార్యను అని ఎదుటివాడు అంటే! అది కాదండీ, ఇప్పుడు నేను వేసుకున్న షర్టు ఎవరు కుట్టించిందంటారు? అని క్వశ్చిన్‌మార్క్‌లాంటి అతని ముఖం చూడగానే ఎదుటి వాడు నవ్వకతప్పదు! జవాబుకు ఎదురుచూడకుండానే నా భార్యండీ... నా భార్య కుట్టించింది. ఈ కలర్ నాకు బాగుంటుందని ముచ్చటపడి కుట్టించింది అంటాడు. అంతటితో వగలడే. మీకు హిందీ వచ్చాని ఒక చచ్చు ప్రశ్న వేస్తాడు. ఎదుటివాడు ఏదో కాస్త! అంటే చాలు నా భార్య బ్యూటిఫుల్ హిందీ మాట్లాడుతుందండీ! బ్యూటిఫుల్! ఇంగ్లీషు మాత్రం! అబ్బ... బ్రహ్మాండం! అని బోరు కొట్టిస్తాడు. ఏపని చెప్పినా అతనికి నా భార్యకీ కంపెనీ తెలుసండీ! ఆవిడ టీచర్ కదా! అన్నిచోట్లా తిరుగుతుంటుంది స్కూలు విషయంగా, నా భార్యకు తెలీని విషయం లేదు అంటూంటాడు.

అలాగే కొందరు మగవాళ్ళు భార్యల్ని వాళ్ళ

ఎదుటే తెగపొగిడేస్తుంటారు! అలాంటి మగ వాళ్ళని చూస్తే చావచితగ్గొట్టాలనిపిస్తుంది. అలాంటి భర్తని చూస్తూ ఆడదానికి గౌరవంకంటే లోకువై అంతర్గతంగా అసహ్యం కూడా కలుగుతుంది. భార్యను సంతోషపెట్టడానికి భర్త తంటాలు పడినా తన విలువ ఎంతలో ఉంటోందో గ్రహించలేదు. అలాంటివాళ్ళను ''ఆడంగి'' వాళ్ళనే అనాలి. అనుభవంగల పెద్దలు చెప్పినట్లు తన భర్తను గౌరవించలేని స్త్రీ, తన్ను తాను గౌరవించుకోలేదని. అట్లాంటి భర్తకు భార్యగా ఉన్నందుకు తనమీద తనకే అసహ్యం కలగడంసహజం. కొందరు మగవాళ్ళు భార్యలను దేవతలా చూసినా పైకి భార్యను ఇతరులవద్ద మెచ్చుకోవడానికీ, పొగడడానికి ఇష్టపడరు. అది సిగ్గువల్ల కొందరూ, సంకోచం వల్ల కొందరూ! భార్యలను లోలోపల ఆరాధించినా ఇతరు మెచ్చుకుని పొగిడి ఆనందించే ఆడదాని అమృత హృదయంలో ఓ మూల అసూయ అనే మాయని మరకను ఎందుకు పెట్టాడో ఆ దేవుడు.

''ఆడనేర్చినా వేటాడనేర్చినా ఆడదీ ఆడదే'' అంటూ నా పెళ్ళయిన కొత్తలో మా వారు గాంధారానికీ, మధ్యమానికీ మధ్య శృతిలో (అపశృతిలో) ఆనాటి చెంచులక్ష్మితో సి. హెచ్. నారాయణరావు కమలాకోట్నీసుతో పాడిన పాటను బాత్‌రూమ్‌లో పాడుతుండేవారు. ఆడదీ ఆడదే అంటే అర్థం ఏమిటోనని ఆలోచించేదాన్ని పద్దెనిమిదేళ్ళ పడుచుగా ఆనాడు! కానీ, పోను పోనూ నా అనుభవంలో ఆడవాళ్ళలో ఎక్కువగా ఉండే అసూయా సంకుచితస్వభావాలే (నారోమైండెడ్ నెస్) ఈ ''ఆడదీ ఆడదే'' అని మగవాళ్ళు అనేందుకు కారణమైందని అనిపించింది.

భూకంపాలూ! జరుగుతున్నాయని మా అత్తగారు అన్న మాట నిజమనిపిస్తుంది.

ఒక్కొక్క కోడలూ అవతలింటి కోడలితో తన అత్తగారి గురించి లేనిపోని చాడీలు చెపుతుంటే అయ్యయ్యో అత్తగారూ అంతే ఏం చెప్పమంటారు అంటూ కాసేపు అత్తల్ని దుయ్యబట్టి ఆ కోడలు, ఈ కోడలూ తృప్తి పడతారు! కొందరు అత్తలు కోడళ్ళని దుయ్యబడుతూ తమ కూతుర్ల గుణగణాలు తెగపొగిడేస్తుంటారు. తమ కూతుర్ల అత్తగార్లు కూడా ఇలాగే ఇంకో పొరుగింటావిడతో తమ కూతుర్లని దుయ్యబడుతూ వాళ్ళ వాళ్ళ కూతుర్లని పొగుడుతుంటా రనే జ్ఞానం ఈ అత్తగార్లకుంటే 'ఆడదీ ఆడదే'' అనేమాట వచ్చేదికాదేమో! నిజంగానే కొందరు ఆడవాళ్ళది విచిత్రమైన మనస్తత్వం! ఒక అత్తగారికి గడుసుకోడలు



భానుమతీ రామకృష్ణ

తన భార్య గుణగణాలను, గొప్పదనాన్ని మెచ్చుకుని పొగడినప్పుడు కూడా లోలోపలే మురిసిపోయి ఉప్పొంగి పోతారే తప్ప పైకి ఆడంగి వాళ్ళలాగా భార్యాజపం చేయరు!

మగవాళ్ళలో ఉన్నట్లే ఆడాళ్ళల్లోనూ ఈ రెండు రకాలూ ఉన్నాకూడా చాలావరకూ భర్తల్ని పొగడటమో! లేక దుయ్యబట్టడమో! ఈ రెండిట్లో ఏదో ఒకటి చేసే ఆడవారే ఎక్కువ! మగవారిలో భార్యాదాసులు కొందరే అయితే ఆడవాళ్ళలో భర్తాదాసీలు అందరూను అని అనాల్సిందే! తన భర్తనీ, భర్త గొప్పదనాన్ని

పుట్టిన వాళ్ళంతా చావకుండా బ్రతికే ఉంటే ఈ భూలోకంలో చోటుండేదికాదుకదా! అత్తలూ— కోడళ్ళూ తల్లీ కూతుళ్ళలా ఉంటే, మామా అల్లుళ్ళు, తండ్రీ కొడుకుల్లా ఉంటే, ఈ ప్రపంచంలో పదవుల కాంక్షతో యుద్ధాలే లేకుండా ఉంటే, బియ్యంలో రాళ్ళు కలపకుండా ఉంటే, చక్కెరలో రవ్వ కలపకుండా ఉంటే నూనెలో నీళ్ళు పొయ్యకుండా ఉంటే, ఇంకా ఎన్నో కల్తీలు, కపట వ్యాపారాలూ లేకుండా ఉంటే ప్రపంచం ఎంత శాంతిమయంగా ఉండేదో! అలా లేదు కమకనే ఇన్ని ఉత్పాతాలు! ప్రళయాలూ!

తటస్థపడితే ఆ అత్తగారు తమ కోడల్ని పొరుగింటి వాళ్ళ కోడలు ఏ సుజాత దగ్గరో దుయ్యబడుతూ ఉంటే కనీసం, అదేమిటి పిన్నిగారూ మీ కోడలు కాస్త గడుసుదే అయినా మీరే అనుసరించి పోవాలనో, లేక అంతా మౌనంగా విని తలూపి వెళ్ళడమో చేస్తే ఏ గొడవా లేదు! అలా కాకుండా అవును పిన్నీ మరీ మీ కోడలుకి మిడిసిపాటు ఎక్కువ, బాగా ఉన్న ఇంటి నుంచి వచ్చిందికదా అందుకే ఆ నీలుగు. పాపం! నీలాంటి మంచి అత్తను నాకు దేవుడు ఇవ్వలేదే అని నేను బాధపడుతుంటాను. మా అత్తగారి సంగతి మీకు

తెలుసుకదా అని సుజాత కళ్ళనీళ్ళు తుడుచుకుంటుంటే తెలీకేం! బతికి నంతకాలం మొగుడ్నీ, అత్తగార్ని రాచిరంపాన పెట్టిందికదా! అని ఈ అత్తగారు సుజాత అత్తగారిపై చురకలు వెయ్యకుండా ఉన్నా గొడవలు ఉండకపోను.

అత్తలు అత్తల్నీ, కోడళ్ళు కోడళ్ళనీ సమర్ధించుకుని రూలింగ్ పార్టీ, అపోజిషన్ పార్టీల మాదిరి ఉన్నా ఫర్వాలేదుకాని, అప్పుడప్పుడూ ఈరెండు పార్టీలలోనూ బలహీనతలు ఏర్పడి ఒకళ్ళకు తెలీకుండా ఒకళ్ళు ప్రతి పక్షాలతో కలిసినట్లు ఒక ఇంటి అత్త ఇంకొక ఇంటి కోడలితో తన కోడలి గురించి చాడీలు చెప్పినప్పుడు ఆ కోడలు, సాటి కోడల్ని సమర్ధించకుండా ఈ అత్త గారికి తాళం వేసినప్పుడే చిక్కొస్తుంది. అంతటితో ఊరుకుంటే ఫర్వాలేదు. మరుక్షణం దుయ్యపట్టబడ్డ కోడలు లోపల్నించి వచ్చి ఏమోయ్ సుజాతా ఎంతసేపైంది వచ్చి అంటూ లోపలకు తీసుకువెళ్ళగానే, ఆ అత్తగారు కోపంగా మరోవైపునుంచి లోపలకు వెళ్ళడం చూసి వచ్చిన సుజాత ఊరుకుంటుందా? అది కాదోయ్ మరీ మీ అత్తగారికి అంత ఇదేమిటి. నీవంటే కాస్తకూడా పడదు. కూతురి గొప్పలు చెప్పుకుని మురిసిపోతోంది. నిన్ను నానా తిట్లూ తిడుతోంది. ఎలా సహిస్తున్నావు! మీ ఆయనకు చెప్పలా? ఇదీ ఆ సుజాత వరస. ఇదంతా విన్న ఆ కోడలు పిల్ల నిజంగానే గొప్పమనసు (బ్రాడ్ మైండెడ్‌నెస్) కలదైతే ఆ ఏదో పెద్దావిడ ఆవిడకి మన పద్ధతులు నచ్చకపోవడంతో ఆశ్చర్యం ఏముందీ! ''జనరేషన్ గ్యాప్'' మనమే అర్ధం చేసుకుని అవన్నీ పట్టించుకోకుండా పోవాలోయ్. మా అమ్మకూడా ఇలాగే మా అన్నయ్య భార్యను సాధించేది. నేనే సర్దుతుంటాను వాళ్ళతగాదాలు! ఇంతకీ మా వదిన మంచిదే, మా అమ్మ చెడ్డదేంకాదు. కానీ మా అన్నయ్యతో మా అమ్మ ప్రేమగా మాట్లాడటం, లేక భోజనం చేసేటప్పుడు దగ్గరుండి అది తిను వాయనా, ఇది తినునాయనా, మరీ చిక్కిపోతున్నావు అంటూ మా అమ్మ అన్నయ్య తలనిమరడం, అది చూసి మా వదినకు కొద్దిగా జలసీ క్రియేట్ కావడమే ఈ తగాదాలకి కారణం! ఒకళ్ళనొకళ్ళు అర్ధం చేసుకుంటే ఏ బాధాలేదు అంటూ ఆ కోడలు చెపితే అంతకన్నా మంచి కోడలు లేదనుకోవాలి! అంతేకాదు అలాంటి నేరోమైండెడ్ సుజాత లాంటి వాళ్ళకి బుద్ధి చెప్పినట్లు అవుతుంది.


అదే మగాడైతే తన అత్తగారు, తన భార్యను తినవే తల్లీ, చిక్కిపోతున్నావు అంటే ఎగతాళిగా నవ్వి ఊరుకుంటాడు అంతేగానీ జెలసీ ఫీలయ్యి సాధించి గొడవ పెట్టుకోడు. అది మగజన్మకు దేవుడిచ్చిన వరం! (బ్రాడ్‌మైండెడ్‌నెస్) మగవాళ్ళతో సమానంగా హక్కులు కోరే ఆడవాళ్ళు మగవాళ్ళకుండే బ్రాడ్ మైండెడ్ నెస్ కూడా అలవర్చుకుంటే ఎంతో బాగుండును. అన్నా, వదినా అన్యోన్యంగా ఉంటే చూడలేని ఆడబిడ్డలూ ఉన్నారు. అత్తాకోడలూ సఖ్యతగా ఉంటే చూసి ఓర్చుకోలేని పొరుగింటి పుల్లమ్మలు వాళ్ళ మధ్య పుల్లలు పెట్టి, తగాదాలూ పెట్టి, తమాషాలు చూస్తారు. ఆడవాళ్ళలో అక్కడే అసూయ పరాకాష్ఠనందుకుంటుంది. కొడుకూ కోడలూ సంతోషంగా ఉన్నారని ఆనందపడే మామగార్లు ఉన్నారు గాని, అత్తగార్లు తక్కువే! ఒకవేళ ఉన్నా అలాంటి మంచి అత్తలకు కొడవళ్ళలాంటి కోడళ్ళు వచ్చి గుండెకోత పెడుతుంటే గుడ్లనీళ్ళు కుక్కుకుని కుమిలే అత్తగార్లూ లేకపోలేదు.


ఇంతకీ మా అబ్బాయి చాలా మంచివాడు. ఎంత మంచివాడంటే ఎదుటి వాళ్ళ మనసు నొప్పించడం వాడికి ఇష్టం ఉండదు. అందుకే వాడ్ని వాడే బాధ పెట్టుకుంటుంటాడు. ఇంతకీ ఆ ఎదుటి వాళ్ళు ఎవరని

అడుగుతున్నారా? అదే... ఇంకెవరూ! వాడి భార్యే! ఎంతనేర్చినా, ఎంత చదివినా, ఎంత వ్రాసినా, ఎంత తెలిసినా, ఎంతజ్ఞానం ఉందనుకున్నా'' చూశారానేను ఒక ఆడదాన్నే. అంతేకాదు అత్తగార్ని కూడా. కానీమా

మూలు అత్తగార్నికాదు. అర్ధంచేసుకోడానికి ప్రయత్నించే అత్తగార్ని, అంతేకాదు అవతలి వాళ్ళను అవస్థ పెట్టడం కూడాఇష్టంలేక ఆ అవస్థేదో నేనేపడే అత్తగార్ని. నా పోలికే నా కొడుక్కి వచ్చింది. చూశారా మళ్ళీ ఎటుతిరిగీ అక్కడికే వచ్చాను. ఉంటానూ!

●



## హాలాహలం

పాపాయికి కులంలేదు
రూపాయికి కులంలేదు
భక్తికీ, భుక్తికీ, కులం లేదు
కానీ,
నీకూ, నాకూ మధ్య నిప్పి
చీలుస్తున్న హాలం కులం
మనిద్దరి మనసుల్ని
కాలుస్తున్న హాలాహలం కులం
మానవత్వం కులం
మంచితనం కులం

డా. ముక్తేవి భారతి